క్లుప్తంగా

శ్రీరామ నవమికి ఆలయాలు ముస్తాబు



ముస్తాబైన శ్రీరామాలయం

తుక్కుగూడ: శ్రీరామ నవమి ఉత్సవాలకు మున్సిపాలిటీ పరిధిలోని ఆలయాలను ఆయా ఆలయ కమిటీ సభ్యులు ముస్తాబు చేస్తున్నారు. బుధవారం నిర్వహించే కల్యాణోత్సవాలకు ఇమామ్‌గూడ శ్రీరామాలయం, రావిర్యాల లోని ఓంకారేశ్వరాలయంలో ఇప్పటికే ఏర్పా ట్లు పూర్తి చేశారు. విద్యుత్ దీపాలతో ఆలయాలను అలంకరించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం



పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న టీడీపీ నాయకులు

కందుకూరు: టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం మండల కేంద్రంలో నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు బాల్‌రాజ్ ఆధ్వర్యంలో పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అధ్యక్షుడు సుభాష్‌యాదవ్, నియోజకవర్గ కోఆర్డినేటర్ జగదీశ్‌రెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు సవీంద్రచౌహాన్ తదితరులు పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టీడీపీతోనే బడుగు బలహీనవర్గాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పన్ను చెల్లించకుంటే ఆస్తుల సీజ్

ఎల్‌బీనగర్ సర్కిల్–3 డీసీ మారుతీదివాకర్

ఎల్‌బీనగర్: మరో రెండు రోజుల్లో ఆస్తి పన్ను చెల్లింపు గడువు ముగిస్తుండంతో అధికారులు ఆస్తి పన్ను వసూళ్లలో కఠిన నిర్ణయాలకు సిద్ధం అవుతున్నారు. బకాయిదారులపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇప్పటికే రెడ్ నోటీసులు జారీ చేశారు. తాజాగా వారెంట్లు జారీ చేసి నిర్ణీత గడువులోపు పన్ను బకాయిలు చెల్లించని పక్షంలో ఆస్తులను సీజ్ చేసేందుకు రంగం సిద్ధం చేశారు. తాజాగా ఎల్‌బీనగర్ సర్కిల్–3లోని హయత్‌నగర్ డివిజన్‌కు చెందిన సామ శంకర్ రెడ్డి రూ. 1.23 కోట్ల మేరకు ఆస్తి పన్ను బకాయి ఉంది. ఈ విషయంలో అధికారులు పలుమార్లు పాత బకాయిలు చెల్లించాలని నోటీసులు జారీచేశారు. అయినా ఆయన మొండికేయడంతో బుధవారం డీసీ మారుతీదివాకర్ ఆధ్వర్యంలో రెవిన్యూ అధికారులు సుష్మా చౌరస్తాలోని నిషా బార్ అండ్ రెస్టారెంట్‌తోపాటు పలు షాపులను సీజ్ చేశారు. ఈ సందర్భంగా మారుతీదివాకర్ మాట్లాడుతూ... బకాయిదారులు అందరూ గడువులోగా ఆస్తి పన్నులు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. తమ ఆస్తులను సీజ్ వరకు పోకుండా చూసుకోవాలని కోరారు.

సత్వరమే రోడ్ల మరమ్మతు

ఎల్‌బీనగర్: ఎప్పటికప్పుడు రోడ్ల మరమ్మతులను చేపట్టి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. సాహెబ్‌నగర్‌లో జరుగుతున్న రోడ్డు మరమ్మతు పనులను జీహెచ్ఎంసీ ఏఈ రాకేష్‌తో కలసి బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... పనులు జరుగుతున్నప్పుడు పాదచారులు, వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఏఈకి సూచించారు.

డిమాండ్ల సాధనకు పోరాడాలి



మాట్లాడుతున్న బేర బాలకిషన్

చైతన్యపురి: బ్యాగరి కులస్తులు ఐక్యంగా ఉండి తమ డిమాండ్ల సాధనకు పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ మాలల ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు బేర బాలకిషన్ (బాలన్న) అన్నారు. గ్రేటర్ హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాల బ్యాగరి వృత్తిదారుల సంఘం విస్తృత స్థాయి సమావేశం సరూర్‌నగర్ కట్ట మైసమ్మ ఆలయ ప్రాంగణంలో బుధవారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న బేర మాట్లాడుతూ... కాటికాపరులకు గుర్తింపు కార్డుల అందజేయాలని, మాల బ్యాగరి వృత్తిదారులకు జీవిత బీమా, ఆరోగ్య బీమా వంటి సౌకర్యాలను కల్పించాలన్నారు. సంక్షేమ భవన్ నిర్మాణానికి రెండు ఎకరాల స్థలం కేటాయించి రూ. 5 కోట్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎమ్మెల్సీ, నామినేటెడ్ పదవులు ఇవ్వాలన్నారు. హిందూ శ్మశాన వాటికలు కబ్జా కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మన్నె శ్రీధర్‌రావు, జిల్లాల బ్యాగరి, కాటి కాపరి వృత్తిదారులు పాల్గొన్నారు.

పుష్కర కాలంగా సమస్యల తిష్ట

- కనీస వసతులు కల్పించని 'కార్పొరేషన్'
- పట్టించుకోని ప్రజా ప్రతినిధులు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సాయినగర్ కాలనీవాసులు



సమస్యలు వివరిస్తున్న సాయినగర్ కాలనీ వాసులు

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని 19వ డివిజన్‌లో సాయినగర్ కాలనీ–2లో కనీస వసతులు లేక కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్నారు. 12 ఏళ్లుగా సీసీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి వసతి లేక సతమతమవుతున్నారు. పలుమార్లు ప్రజాప్రతినిధులకు వినతులిచ్చినా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.

సింగిల్ ఫేస్ కరెంట్‌తో ఇబ్బందులు

కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్‌కు చెందిన సర్వే నెంబర్లు బాలాపూర్ శివారుకు ఆనుకుని ఉండటం తోపాటు ఏఆర్‌సీఐతో పాటు ఆర్‌సీఐఆర్, ఇమారత్, బీడీఎల్ కంపెనీలకు సమీపంగా ఉండడంతో అందులో పని చేస్తున్న ఉద్యోగులు సాయినగర్ కాలనీ–2లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారు. వారితో పాటు వివిధ జిల్లాలకు చెందిన వారు నివాసముంటున్నారు. కార్పొరేషన్ ఏర్పాటు కాకముందు.. నాదర్‌గుల్ పంచాయతీగా ఉన్నపుడు అభివృద్ధి పనులు చేపట్టాలని పలుమార్లు సర్పంచ్ చుట్టూ తిరిగారు. అయినప్పటికీ సమస్యలు పరిష్కారమవ్వలేదు. తదనంతరం నగర పంచాయతీగా అప్‌గ్రేడ్ అయ్యాక కాలనీ వాసుల కష్టాలు తీరుతాయని ఆశించినా ఫలితం దక్కలేదు. పన్నెండేళ్లుగా కార్పొరేషన్ అధికారులకు వినతిపత్రాలు సమర్పిస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ లేక ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకే విద్యుత్ స్తంభానికి విద్యుత్ కనెక్షన్‌లు ఇవ్వడంతో విద్యుత్ సరఫరాలోనే ఆటంకాలు ఏర్పడుతున్నాయి. పేరుకు 24గంటలు విద్యుత్ సరఫరా అని చెబుతున్నా కనీసం ఐదు గంటలైనా విద్యుత్ సరఫరా అవ్వడం లేదని ఆరోపిస్తున్నారు. సింగిల్ ఫేస్ కరెంట్ ఇవ్వడంతో ఇబ్బంది పడుతున్నామని వాపోతున్నారు. పట్టించుకోవాల్సిన కార్పొరేటర్ సైతం చేతులెత్తేయడంతో సమస్య జఠిలంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా ఇళ్లు కట్టుకునే వారి వద్దనుంచి వసూళ్లకు పాల్పడుతున్న ప్రజాప్రతినిధులు అభివృద్ధి విషయంలో మాత్రం నోరు విప్పడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు కల్పించుకుని సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

ఎన్నికలుంటేనే గుర్తొస్తాం



గ్రామ పంచాయతీగా ఉన్నప్పటి నుంచి కార్పొరేషన్ ఏర్పాటయ్యాక కూడా అధికారులకు, ప్రజా ప్రతినిధులకు సమస్య వివరిస్తున్నాం. హనుమాన్ ఆలయం నుంచి ఈదమ్మ ఆలయం వరకు ఉన్న కాలనీవాలసుల గురించి పట్టించుకునే వారే లేరు. కాలనీకి చుక్క నీరు సరఫరా కాకున్నా జలమండలికి ఇప్పటి వరకు రూ.75 వేలు చెల్లించాం. ట్యాక్సులు చెల్లిస్తున్నాం కానీ రోడ్ల వసతి లేదు. అండర్ డ్రైనేజీ లేదు. కాలనీలు శుభ్రం చేసేవారు లేరు. ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజాప్రతినిధులకు గుర్తొస్తాం.

– అనిల్‌కుమార్, కాలనీ వాసి

చదువులు పూర్తయ్యాకే వివాహం

సీడీపీఓ షబానా

కందుకూరు: మండల పరిధిలోని లేమూరు జెడ్పీహెచ్ఎస్, అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం ఐసీడీఎస్ సీడీపీఓ షబానా ఆధ్వర్యంలో బేటీ బచావో–బేటీ పడావో మరియు పోషణ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలికల చదువుతో పాటు వారు ఆరోగ్యంగా ఎదగడానికి చేపట్టాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం పరీక్షా ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ.. దేశంలో బాలబాలికల లింగ నిష్పత్తిని తగ్గించేలా చొరవ చూపాలన్నారు. బాలికను రక్షించుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. ఉన్నత చదువులు పూర్తయిన తర్వాతే బాలికలకు వివాహం చేయాలన్నారు. హెచ్ఎం అరుంధతి మాట్లాడుతూ.. మనం రోజు తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలకు ప్రాధా న్యత ఇవ్వాలన్నారు. చిరుధాన్యాల్లో ప్రోటీన్లు, ఫైబర్ అధికంగా ఉండటంతో ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శ్రీలత, ఏఎన్ఎం మణెమ్మ, వా ర్డు సభ్యుడు యాదగిరిరెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు స్వరూప, శైలజ, బాలమణి, సమంత తదితరులు పాల్గొన్నారు.



ఐసీడీఎస్ అధికారులు పంపిణీ చేసిన పరీక్ష ప్యాడ్లతో విద్యార్థులు

ఏసీపీ అంజయ్యకు సన్మానం

మహేశ్వరం: మండల పరిధిలోని అంబేడ్కర్ యువజన సంఘం ఘట్టుపల్లి సభ్యులు బుధవారం ఏసీపీ అంజయ్యను ఘనంగా సన్మానించారు. తుక్కుగూడలోని ఆయన కార్యాలయంలో అంబేడ్కర్ ఫొటోను బహూకరించారు. ఏసీపీని కలిసిన వారిలో అంబేడ్కర్ యూత్ గౌరవ అధ్యక్షుడు శేఖర్, స్వామి, యూత్ అధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శులు అంజయ్య, రాజు, సహాయ కార్యదర్శి డి.రాజు, సీపీఎం నాయకులు గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ల ఎంపిక



పవన్‌కుమార్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు, ముఖ్యనాయకులతో పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ ఫ్లోర్ లీడర్‌గా 28వ డివిజన్ కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్‌ను, డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా 12 డివిజన్ మామిడిపల్లి కార్పొరేటర్ యాతం పవన్‌కుమార్ యాదవ్‌ను ఎన్నుకున్నారు. మంత్రి సబితారెడ్డి ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధ్యక్షుడు రాంరెడ్డి వెల్లడించారు. ఎన్నిక అనంతరం బడంగ్‌పేట కార్పొరేషన్ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పి.శోభ, పి.శ్రీనివాస్‌రెడ్డి, ఆర్.కవిత, బి.స్వప్న, ఎస్. స్వప్న, ఏనుగు రాంరెడ్డి, జె.భారతమ్మ, బి.దీపిక, ఎం.లలిత, ఎల్.మమత, బి.రోహిణి, కోఆప్షన్ సభ్యులు గుర్రం ప్రసన్న, జగన్మోహన్‌రెడ్డి, రఘునందన్‌చారి, ఎస్.జ్యోతి, షేక్ ఖలీల్‌పాషా, నాయకులు ఎన్.నరేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు రాంరెడ్డి

మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు చర్యలు

మంత్రి సబితారెడ్డి హామీ



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్, దళిత సంఘాల నాయకులు

మీర్‌పేట: కార్పొరేషన్ పరిధిలో జంక్షన్ వద్ద మహనీయుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని మంత్రి సబితారెడ్డి హామీ ఇచ్చారు. ఇటీవల కార్పొరేషన్ పరిధిలో ప్రధాన రహదారులను విస్తరించారు. కూడళ్లను అభివృద్ధి చేసి జంక్షన్‌లుగా అభివృద్ధి చేయనున్నారు. బాలాపూర్ చౌరస్తా వద్ద డాక్టర్ బీఆర్.అంబేడ్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్‌రాంల విగ్రహాలను ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్, దళిత సంఘాల నాయకులు బుధవారం మంత్రి సబితారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఇందుకు మంత్రి స్పందిస్తూ త్వరలోనే విగ్రహా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జిల్లా విజయ్, జెటావత్ శ్రీనివాస్ నాయక్, దిండు భూపేశ్‌గౌడ్, కార్పొరేటర్లు బైగళ్ల బాలమణి, సిద్దాల బీరప్ప, ఇంద్రావత్ రవినాయక్, అంబేడ్కర్ యువజన సభ్యులు కొంగరి నర్సింహ మాదిగ, ముచ్చర్ల ఆనంద్, తోట్ల శ్రీనివాస్ మాదిగ, సీహెచ్.నాగరాజు, గద్ద శ్రీను, పుల్లయ్య మాదిగ ఉన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

కందుకూరు: మండల పరిధిలోని ఆకులమైలారం గ్రామానికి చెందిన తల్లోజు చిన్న యాదగిరి చిన్న కుమార్తె శ్రీవాణి తీవ్ర అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఆమె చికిత్సకు అవసరమైన రూ.2.50 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంత్రి సబితారెడ్డి చొరవతో ముందస్తుగా ఎల్‌ఓసీ మంజూరైంది. బుధవారం మంత్రి తన నివాసంలో బాధితురాలి కుటుంబ సభ్యులకు ఆ మంజూరు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, సర్పంచ్ గొరిగె కలమ్మరాజు, నాయకులు ఆనంద్, బాల్‌రెడ్డి, సదానంద్‌గౌడ్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి సహకారం

బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్‌గౌడ్



ఆలయ కమిటీ సభ్యులకు చెక్కు అందజేస్తున్న వీరేందర్‌గౌడ్

మహేశ్వరం: ఆలయాల నిర్మాణానికి తమవంతు సహకారం అందిస్తామని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్‌గౌడ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని చిన్నతూప్రలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి తమవంతుగా రూ.లక్ష ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని సూచించారు. గ్రామంలోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కె.రఘుపతిగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంజయ్యగౌడ్, గ్రామస్తులు శ్రీనివాస్‌గౌడ్, తిరుపతయ్యగౌడ్, జంగిలి, రాఘవేందర్ గౌడ్, ప్రవీణ్, అంజయ్య, సత్యనారాయణ, పుష్పమ్మ, పాండు, రమేశ్, శ్రీశైలం, సందీప్, నాగరాజు, ప్రమీళ, మురళి పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై అవగాహన కల్పించండి

ఐసీడీఎస్ సీడీపీఓ సక్కుబాయి



మాట్లాడుతున్న సీడీపీఓ సక్కుబాయి

ఆమనగల్లు: చిరుధాన్యాలను తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ సీడీపీఓ సక్కుబాయి అన్నారు. పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం పోషణ పక్వాడా అభియాన్‌లో భాగంగా చిరుధాన్యాలపై పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కొర్రలు, సజ్జలు, సామలు, అరికలు, జొన్న లు తదితర చిరుధాన్యాల్లో అధికంగా ప్రొటీన్స్, ఫైబర్, విటమిన్స్ ఉంటాయని చెప్పారు. గ్రామాల్లో చిరుధాన్యాలపై అవగాహన కల్పించాలని కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఫారూక్‌హుస్సేన్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు శబరి, సరళ, పార్వతి, పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ శ్రీను, కార్యదర్శులు పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధికి కేంద్రం నిధులు

సర్పంచ్ చంద్రయ్యగౌడ్



పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ చంద్రయ్యగౌడ్ తదితరులు

మహేశ్వరం: గ్రామ పంచాయతీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తోందని అమీర్‌పేట్ సర్పంచ్ బస్వ శ్రీశైలం గౌడ్ అన్నారు. మండల పరిధిలోని అమీర్‌పేట్ గ్రామంలో రూ.20లక్షల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్డు నిర్మిస్తున్నారు. ఈ పనులను బుధవారం సర్పంచ్ శ్రీశైలంగౌడ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు కేంద్రం చర్యలు తీసుకుంటుందన్నారు. గ్రామంలో యూజీడీలు, సీసీ రోడ్ల నిర్మాణం,. వీధిదీపాల ఏర్పాటు తదితర పనులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పి.నర్సింగ్, ఎంపీటీసీ సభ్యులు పి.కుమారిరాయప్ప, మాజీ సర్పంచ్ అనంతయ్య గౌడ్, మాజీ ఉప సర్పంచ్ యాదయ్య, వార్డు సభ్యులు వెంకటేశ్‌గౌడ్, బి.రాజు, బి యాదయ్య, గ్రామస్తులు శ్రీరాములు, మచ్చేందర్, ఎర్ర చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలి

డీసీపీ సాయిశ్రీ



చిన్నారులతో డీసీపీ సాయిశ్రీ తదితరులు

వనస్థలిపురం: విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఎల్‌బీనగర్ జోన్ డీసీపీ సాయిశ్రీ అన్నారు. వెంకటరమణకాలనీలోని రవీంద్ర భారతి పాఠశాల ప్రాథమిక విద్యార్థుల స్నాతకోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డీసీపీ విద్యార్థులకు పతకాలు, ప్రశంస పత్రాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. పాఠశాల జోనల్ డీన్ కె.జ్యోతి, ప్రిన్సిపాల్ సూర్యనారాయణ, డీవి దయాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆడపిల్ల పెళ్లికి ఆర్థికసాయం

తలకొండపల్లి: మండల పరిధిలోని మాదాయిపల్లికి చెందిన ముదిగొండ పద్మమ్మ తన కూతురి పెళ్లి జరిపించడానికి నిశ్చయించింది. పెళ్లి ఖర్చులకు డబ్బులు లేక మథనపడసాగింది. స్థానిక నాయకులతో విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ తన ట్రస్టు ద్వారా పద్మమ్మ కూతురు పెళ్లికి సహాయం చేస్తానని భరోసా పలికారు. బుధవారం ట్రస్టు సభ్యులచే 100 కేజీల బియ్యంతో పాటు, నగదును అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అజీజ్, మల్లేష్, రవి, సత్యనారాయణ, అంజయ్య, గౌరయ్య తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్‌కు రూ.3వేలు అందజేత..

కడ్తాల్: మండల కేంద్రానికి చెందిన ఎర్రోల వెంకటేశ్ విధి నిర్వహణలో భాగంగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై గాయపడ్డాడు. బాధితుడిని బుధవారం జిల్లా ఎంపీటీసీల సంఘం గౌరవ అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించారు. వైద్యఖర్చుల నిమిత్తం రూ.3 వేలు ఆర్థిక సాయం అందించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో వార్డు సభ్యులు మల్లయ్య, శ్రీను, నాయకులు రాజేశ్, భానుకిరన్, శ్రీనునాయక్, శంకర్, రవి ఉన్నారు.

శివారు కాలనీల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ

ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



హయత్‌నగర్ పాతబస్తీలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

హయత్‌నగర్: మహానగర శివారు ప్రాంతాల్లో భాగంగా ఉన్న హయత్‌నగర్ డివిజన్‌లో వేగంగా కాలనీలు విస్తరిస్తున్నాయని ఆయా కాలనీల్లోని ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రత్యేక నిధులతో చర్యలు తీసుకుంటున్నామని ఎల్‌బీనగర్ మ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. బుధవారం కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డితో కలిసి హయత్‌నగర్ డివిజన్‌లోని వర్ధయ్యనగర్, శంకర్‌నగర్, ముదిరాజ్ బస్తీ, రజకబస్తీ, కాస్‌బాగ్, వెంకటాద్రి నగర్‌లలో సుమారు రూ. 1.64 కోట్ల వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ... గత ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని, సమస్యలు లేకుండా ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తిరుమల్‌రెడ్డి, నాయకులు శ్రీధర్‌గౌడ్, భాస్కర్‌సాగర్, మల్లేష్, భాస్కర్ పాల్గొన్నారు.

అభివృద్ధే ప్రధాన అజెండా

వనస్థలిపురం: నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన అజెండాగా ముందుకు సాగుతున్నామని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అన్నారు. బుధవారం వనస్థలిపురం డివిజన్ పరిధిలో రూ. 48 లక్షల వ్యయంతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు ఆయన స్థానిక కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డితో కలసి శంకుస్థాపన చేశారు. ఎఫ్‌సీఐ కాలనీలో వాటర్ పైప్‌లైన్ పనులకు, క్రాంతి హిల్స్ కాలనీలో కమ్యూనిటీ హాల్ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, ఎఫ్‌సీఐ కాలనీ అధ్యక్షుడు సిరిగిరి రాంరెడ్డి, నాయకులు రవికుమార్, కృష్ణారెడ్డి, శ్రీధర్‌గౌడ్, లతా ఆనంద్ రాజ్, మధుగౌడ్, పి.వి.ఎస్.రావు, సంతోష్, అజయ్‌యాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేటలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన...

నాగోలు: కొత్తపేట డివిజన్ శ్రీరామలింగేశ్వర కాలనీలో రూ. 3 కోట్ల వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్‌తో కలసి ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. శ్రీ రామలింగేశ్వర కాలనీ కమాన్ నుంచి తెలంగాణ పార్కు వరకు వర్షపు సాఫీగా వెళ్లేందుకు ఆర్‌సీసీ బాక్స్ డ్రైన్స్ పనులకు శంకుస్థాపన చేశారు. విజయపురి కాలనీ కల్వర్టు నుంచి గణేష్ టెంపుల్ వరకు ఆర్‌సీసీ బాక్స్ డ్రైన్స్ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సాగర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు లింగాల రాహుల్ గౌడ్, సీనియర్ నాయకులు మహేష్ రెడ్డి, విశ్వేశ్వరరావు, శ్రీశైలం గౌడ్, దీప్ లాల్, గాలయ్య, బాలాజీ, జంగీర్ బాబు గౌడ్, ఇటికల యాదగిరి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా కొత్తపేట డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ లేకుండానే అభివృద్ధి పనులకు శంకస్థాపన ఎలా చేస్తారని కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ ఎమ్మెల్యేతో వాగ్వాదానికి దిగారు. తనకు ఇచ్చిన సమయం కంటే ముందే వచ్చి మరో స్థలంలో ఎలా శంకుస్థాపన చేస్తారని ప్రశ్నించారు.

'పది' విద్యార్థులకు వీడ్కోలు



విద్యార్థులతో ఉపాధ్యాయులు

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని మంఖాల్ జెడ్పీహెచ్ఎస్‌లో 2022–23 బ్యాచ్ 10వ తరగతి విద్యార్థులకు బుధవారం ఆ పాఠశాలలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. విద్యార్థులు వార్షిక పరీక్షలు మంచి మార్కులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బూడిద తేజస్విని, బాకి విలాస్, పాఠశాల చైర్మన్ బాబు, హెచ్ఎం శోభ, ఉపాధ్యాయులు శ్రీకాంత్, నర్సింహ, యాదయ్య, స్వర్ణలత, గోవర్ధన్‌రెడ్డి, రవికుమార్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.